
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076




# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
సోమవారం | 11 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 5


## రైతాంగానికి అండగా
# తెలంగాణ ప్రభుత్వం
### ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి



వీణవంక-సెప్టెంబర్10(మనం న్యూస్): రైతాంగానికి ఎల్లప్పుడు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవననిర్మాణానికి కౌశిక్‌రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమ కోసం 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు రైతుభీమా, మిగతా 2లో..

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
### మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కిషన్‌రావుపేట గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి పట్ల వివక్ష కొనసాగిందని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరుస్తుందన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు నిధుల మంజూరుతో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ధర్మారం మండలంలోని మేడారం రిజర్వాయర్ నుంచి డి83 కెనాల్‌తో వెల్గటూర్ మండలంలోని 13 గ్రామాలు సస్యశ్యామలం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ మెరుగు కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వేంకటేష్, ఎంపిటిసి సభ్యులు జ్యోతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్, నాయకులు గాజుల బానేష్, కుమ్మరి వేంకటేష్, పూదరి రాజేందర్, బోగే రాజయ్య, సతీష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింహం చెంతకు పంతులు




కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల్లోని అసమ్మతి వాదులు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వైపు చూస్తున్నారన్న 'మనం' కథనం కట్టుకథ కాదని తేలింది. ఆదివారం 'మనం' ప్రచురించిన 'ప్రధాన పార్టీలకు సింహం ముప్పు' అన్న కథనం వాస్తవ రూపాన్ని ప్రతిబింబించింది. మనం విశ్లేషించిన విధంగానే ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు ఎఐఎఫ్‌బి వైపు వరస కట్టనున్నారు. ఈ నేపథ్యంలో మొట్టమొదటి సారిగా కరీంనగర్ మాజీ శాసనసభ్యులు, సీనియర్ నేత కటుకం మృత్యుంజయం ఆదివారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఇంత కాలం భారతీయ జనతా పార్టీలో పనిచేసిన ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లోపాయికార ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నాయని పేర్కొంటూ రెండు రోజుల క్రితమే బిజెపిని వీడారు. ఆయన గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేశారు. డిసిసి అధ్యక్షులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా తనదైన చెరగని ముద్ర వేశారు. అనంతరం బిజెపిలో చేరి ఎన్నికల సందర్భంగా డివిజన్లకు, నియోజకవర్గాలకు ఇంచార్జీగా వ్యవహరించి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు. ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలకు పొసగక, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం ఎఐఎఫ్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డితో కలిసి కలకత్తాకు

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిన మృత్యుంజయం
### రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు
### 'మనం' చెప్పిందే జరుగుతోంది



వెళ్లిన పంతులు, ఆ పార్టీ జాతీయ కార్యదర్శి దేవరాజన్‌తో సంప్రదింపులు జరిపారు. అనంతరం సురేందర్‌రెడ్డి నేతృత్వంలో దేవరాజన్ మృత్యుంజయంకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా కటుకం మృత్యుంజయంకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ప్రకటన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు పంతులు చేరిక హాట్ టాపిక్‌గా మారింది.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



తిమ్మాపూర్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): మండలంలోని అల్గునూర్ 8వ డివిజన్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, రజక సంఘం గ్రామ అధ్యక్షులు తొర్తి సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు సింగం శ్రీనివాస్, పున్నం అశోక్, తొర్తి భగవాన్, తొర్తి సంతోష్, అరవింద్, అనిల్, పున్నం రాజశేఖర్, రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఆదివారం పర్యటించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతగిరి ఆర్అండ్ ఆర్ కాలనీలో సర్పంచ్ పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన గ్రామపంచాయితీ భవనాన్ని రసమయి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పోచమ్మ దేవాయల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వివిధ కుల సంఘాల భవన నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపిటిసి సభ్యులు గొట్టిపర్తి పరుశరాములు, ఎంపిడివో మీర్జా, ఎంపిపి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, తెలంగాణ దళిత సంఘాల జెఏసి జిల్లా అధ్యక్షులు సావనపల్లి రాకేష్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గొడుగు నర్సయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు బొల్లం పర్శరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాసుపాక శంకర్, సిఐటియు మండల అధ్యక్షులు వరుకోలు మల్లయ్య, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బైండ్ల రాజు, మండల నాయకులు రవి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి



## జడ్పీటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి

శంకరపట్నం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): క్రీడల ద్వారా శారీరక ధృడత్వం కలుగడమే కాకుండా, స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలో తాడికల్ గ్రామంలో సర్పంచ్ కీసర సుజాత సంపత్ ఆధ్వర్యంలో సర్పంచ్ కప్ టగ్ ఆఫ్ వార్ క్రీడాపోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించడం వల్ల మంచి స్నేహ బంధాలు బలపడుతాయన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, అప్పుడు క్రీడా స్ఫూర్తి అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పులికోట రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, తాడికల్ ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నరహరి రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు దొంగల రాములు, తాడికల్ సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపిటిసి సభ్యులు బుద్దార్తి వరలక్ష్మి సంపత్, సర్పంచ్‌లు దాసారపు భద్రయ్య, రంజిత్‌రావు, గుర్రం సుజాత సంపత్, వసంత నరసింహారెడ్డి, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ మల్హాల్‌రావు, బిఆర్ ఎస్ నాయకులు సతీష్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు రణవేని ఓదెలు, పూదరి మొగిలి, మహ్మద్ షబ్బీర్, మొలుగూరి రవీందర్, సాగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి శ్రేణులు

కరీంనగర్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన కిరణ్ ఆధ్వర్యంలో గోస్కుల మహేష్, పరాంకుషం త్రినాథ్, శీలం అజయ్, చిగుర్ల అజయ్, పెట్టెం సుధాకర్, ప్రకాష్ ఆచార్య, బూర్ల హేమంత్, ప్రసన్నకృష్ణ, రాజు, శ్యాంలతో పాటు దాదాపు మూడు వందల మంది హిందూ వాహిని, బిజెవైఎంలకు చెందిన కార్యకర్తలు ఆదివారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ వారికి గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, కార్పొరేటర్లు గంధె మాధవి మహేష్, వాల రమణారావు, దిండిగాల మహేష్, ఐలేందర్ యాదవ్, బండారి వేణు, గంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి అండగా తెలంగాణ ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి..

ధాన్యంకొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సాగు నీటి కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు ఘనత ముఖ్యమంత్రి కెసీఆర్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మండలంలో సొసైటీ భవనం ఉండాలనే ఉద్దేశంతో కోటి 40లక్షల వ్యయంతో భవనం, గోదాం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులకు రుణమాఫీ రెండు దఫాలుగా సుమారు 17వేల కోట్ల రూపాయలు చేశారనిఅన్నారు. రాబోయే రోజుల్లో దేశానికి కెసీఆర్ ప్రధానమంత్రిగా కావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నీల కుమారస్వామి, జున్నూతుల సునీత మల్లారెడ్డి, గంగాడి సౌజన్య తిరుపతిరెడ్డి, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, కోమల్‌రెడ్డి, బండ సుజాత కిషన్‌రెడ్డి, ఉపసర్పంచులు రామగుండం రాజ్‌కుమార్, తాడిచెర్ల కొంరయ్య, భానుచందర్, సింగిల్‌విండో డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, సమ్మిరెడ్డి, కావ్యశ్రీనివాస్‌రెడ్డి, రాములు, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి.యాసిన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచి కెసిఆర్ పాలన

## రామగుండం ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః సిఎం కెసిఆర్ పాలన యావత్ దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభివర్ణించారు. ఆదివారం స్థానిక అడ్డగుంటపల్లిలో నిర్వహించిన గృహ నిర్మాణ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణ కార్మికులు రక్తాన్ని చెమటగా మార్చి వారి కుటుంబాల కోసం శ్రమిస్తారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ముందుగా వారికి అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. ప్రమాదం అంచున పనిచేసే కార్మికులకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తామని చెప్పారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతమంతా సర్వనాశనమైందని, మళ్లీ ప్రజలను మోసగించేందుకు ఎన్నికల సమయంలో ముందుకు వస్తున్నారని వ్యాఖ్యానించారు. మోసపూరిత వాగ్దానాల వలలో పడకుండా, కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరోసారి తమకు అవకాశమివ్వాలని చందర్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి,



బాలరాజ్‌కుమార్, నాయకులు మాదాసు రామమూర్తి, నరోత్తంరెడ్డి, శశికుమార్, నారాయణ దాసు మారుతి, పరమేష్, సిద్ధేశ్వర్, రాజు, ఓదెలు, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బిజెపి అభ్యర్థిగా లక్ష్మారెడ్డి దరఖాస్తు



కరీంనగర్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః రాబోయే శాసనసభ ఎన్నికల్లో కరీంనగర్ స్థానం నుంచి పోటీ చేసేందుకు బిజెపి నగర పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆయన ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోని అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పిఆర్టీయు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా 25 ఏళ్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండు సంవత్సరాలు పని చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సాగిన ఉద్యమంలో ఉపాధ్యాయ పోరాట సమితి టిటిజెఎసిలో కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుతం బిజెపి విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయుల రాష్ట్ర సెల్ కో- చైర్మన్‌గా పనిచేస్తున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

### తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్



ముత్తారం,సెప్టెంబర్ 10 మనం న్యూస్ ః తెలంగాణ వీర వణిత చాకలి ఐలమ్మ ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ముత్తారం మండలంలోని మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్ పేర్కొన్నారు. ఆదివారం మచ్చుపేటలో ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా సాయుధ తెలంగాణ పోరాట కాలంలో వారు కనబరిచిన ధైర్య సాహసాలను స్మరించుకున్నారు. వివక్షను ఎదురిస్తూ సాగిన నాటి వారి పోరాట స్ఫూర్తి,తెలంగాణ సాధన ఉద్యమంలో ఇమిడి ఉన్నదని అన్నారు. చాకలి ఐలమ్మ దున్నేవాడిదే భూమి పంట పండించే వాడిదే అనే నివాదంతో పట్వారి శేషగిరిరావు ఇంటిని కూల్చివేసి పంటను పేద ప్రజలను పంచినటువంటి దీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఐలమ్మ జయంతి,వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ,తెలంగాణ పోరాట యోధులను ప్రభుత్వం జయంతి,వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ ,తెలంగాణ పోరాట యోధులను ప్రభుత్వం సమున్నత రీతిలో స్మరించుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు మాదాసి చిన్నయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామప్రజలు పాల్గొన్నారు.



## వీరవనిత చాకలి ఐలమ్మ

ఇల్లందకుంట-సెప్టెంబర్ 10 (మనంన్యూస్) : తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చిట్యాల ఐలమ్మ (చాకలిఐలమ్మ) 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఆమె కనబర్చిన ధైర్యసహాసాలను ఆయన కొనియాడారు. కులవివక్షను ఎదురిస్తూ సాగిన ఆమె పోరాట స్ఫూర్తి ప్రజలకు ఆదర్శమని, తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరు చేసిన వీరవనితను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఐలమ్మ జయంతి,వర్ధంతి కార్య క్రమాలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధ్వంసాని కుమార్, కందాల కొంరెల్లి, రావుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుంచి సిరిసిల్ల స్థానం కోసం సుజాతారెడ్డి దరఖాస్తు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తనకు పోటీ చేసే అవకాశమివ్వాలని కోరుతూ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పోతుగంటి సుజాతరెడ్డి ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట మహిళా మోర్చా నాయకులు పద్మజారెడ్డి, లతారెడ్డి, రాధ, లక్ష్మి, అక్షయరెడ్డి, కుమార్‌లు ఉన్నారు.

## సుల్తానాబాద్‌లో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 10 మనం న్యూస్ ః చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలో రజకసంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పోస్టాఫీస్ ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజకసంఘం మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రజకసంఘం నాయకులు,పురప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిట్టూరి శ్రీనివాస్‌తో పాటు పలువురు చాకలి ఐలమ్మ సేవలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆసలు పేరు చిట్యాల ఐలమ్మ అని,ఆమె ఎన్నో సాయుధపోరాటాలలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చురుకుగా పనిచేసి ఎన్నో ఎదురుదెబ్బలను ఎదుర్కొందన్నారు అని చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక అధునికి పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఆమెను ఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకోవడం ప్రస్తుత యువత స్త్రీలకు,భావితరాలకు దిక్ సూచిగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బిఆర్ఎస్ నాయకులు పారుపల్లి



గుణపతి,వేగోలం అబ్బయ్యగౌడ్,ముత్యం రమేష్,కొత్తకొండ శ్రీనివాస్,నిట్టూరి ఆనంద్,మైలారం మధురయ్య,తోటపల్లి సంతోష్,చాతల శివ,దీపక్, శ్రీనివాస్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసనలు



మంచిర్యాల, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపడుతోన్న నిరసన దీక్షలు ఆదివారంతో 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆదివారం స్థానిక ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు చేతబూని, పాటలు, నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఎన్‌హె చ్‌ఎం ఉద్యోగులు చేపడుతోన్న ఆందోళనకు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనబోయిన బాపు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ బోల్తా..డ్రైవర్‌కు గాయాలు



వీణవంక-సెప్టెంబర్10 (మనం న్యూస్): మండలంలోని చల్లూరుగ్రామం నుండి వీణవంకకు వెళ్తేన్న ఇసుక లారీ ఆదివారం మధ్యాహ్నం ఐలాబాద్ గ్రామం వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. 108కి ఫోన్ చేసి చికిత్స నిమిత్తం డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రధాన రహదారిపై అతివేగంగా వెళ్తున్న వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని , వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రోడ్లపై స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను కోరారు.

## దరఖాస్తులు అందజేత



వీణవంక-సెప్టెంబర్10(మనం న్యూస్): రాబోయే శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ హుజురాబాద్ నియో జకవర్గ అభ్యర్థిగా ఈటలరాజేందర్ ,గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థినిగా ఈటల జమున ల తరుపున ఆదివారం హైదరాబాద్‌లోని బిజేపి రాష్ట్ర కార్యాలయంలో మండల నాయకులు దరఖాస్తులు అందజే శారు. ఈ కార్యక్రమంలో దేశాయిపల్లి,శ్రీరాములపేట, మల్లన్నపల్లి గ్రామాల సర్పంచులు గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి ,కొల్లూరి సంధ్య బాపురావు, బొబ్బల విజయరెడ్డి,భేతిగల్ గ్రామ ఎంపీటీసీ మోరెస్వామి,బిజేవైఎం నాయకులు దాగు అశోక్‌రెడ్డి, బొబ్బల కర్ణాకర్‌రెడ్డి, అరుణ్, హుస్మానియా యూనివర్సిటి విద్యార్థి నాయకుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి విరాళం

కొత్తపల్లి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః పట్టణంలోని రెడ్డిరామయ్య పల్లి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం నరాల రాజు శిరీష దంపతులు ఆదివారం 50వేల16 రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు చిట్యాకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందించిన శిరీష రాజు దంపతులను అభినందించారు. వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనుమాండ్ల చంద్రమౌళి, కౌన్సిలర్లు స్వర్గం నర్సయ్య, చింతల సత్యనారాయణరెడ్డి, చిట్యాకి శ్రీనివాస్, పెంటి రాజమౌళి, సుంకి సత్యం, వేముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిత్వం కోసం తాడూరి బ్రహ్మం దరఖాస్తు



కొత్తపల్లి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః కరీంనగర్ , హుస్నాబాద్ అసెంబ్లీ స్థానాల్లో ఎక్కడ నుండైనా తనకు పోటీ చేసే అవకాశమివ్వాలని కోరుతూ బిజెపి నాయకులు తాడూరి బ్రహ్మం రాష్ట్ర పార్టీకి ఆదివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ చిరకాలం నుంచి బిజెపి కార్యకర్తగా పనిచేస్తున్న తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి, రాష్ట్ర నాయకత్వం తనకు అవకాశమివ్వాలని కోరారు. తనకు అవకాశం రాని పక్షంలో పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయించినా వారి గెలుపుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజ్‌కుమార్ గుప్తా, దుర్గం మారుతి, బాషవేని మల్లేశం యాదవ్, బాసం కుమార్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ బిజెపి అభ్యర్థిత్వం కోసం బొమ్మ, జెఎస్సార్, కోమటిరెడ్డి దరఖాస్తులు



చిగురుమామిడి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ ముగ్గురు నాయకులు కలిసి ఒకే సారి రాష్ట్ర నాయకత్వానికి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ముగ్గురిలో ఎవరికి అవకాశం వచ్చినా, కలిసికట్టుగా విజయం కోసం పాటుపడతామని చెప్పారు.

## మానకొండూరు బిజెపి అభ్యర్థిత్వానికి ప్రవీణ్ దరఖాస్తు



మానకొండూరు, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి బరిలో నిలిచేందుకు మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆదివారం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గీత కార్మిక జిల్లా కన్వీనర్ పూదరి రమణగౌడ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణాచారి, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కూన మహేష్ ముదిరాజ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు కంది రాజిరెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఎదులాపురం అశిన్ తేజ, కార్యదర్శి ఆసరి రమేష్ యాదవ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మర్రి అంజి, నాయకులు బల్ల అంజిముదిరాజ్, హరికాంత్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### ఎంపిపి జక్కుల ముత్తయ్య సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్



ముత్తారం,సెప్టెంబర్ 10 మనం న్యూస్ ః ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ పారుపల్లి శాల గుండ్లపల్లి కి చెందిన పదిమంది బిఆర్ఎస్ పార్టీ పుట్ట మధుకర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎంపిపి జక్కుల ముత్తయ్య,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్ తెలిపారు.పార్టీలో చేరుతున్న వారికి మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ఈ ప్రాంతంలోని పేద విద్యార్థులకు హైదరాబాదులో చదువుకోవడం కోసం ఫ్రీగా హాస్టల్ వసతి కల్పించి చదివించేందుకు కూడా పుట్ట మధన్న ప్రాణాలికలు సిద్ధం చేశారు. ఇంతకీ ముందు చేపట్టిన మధ్యాహ్న భోజనం మంథనిలోని పేద విద్యార్థులకు ఫ్రీగా బస్సు పాసు సౌకర్యంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కి అండగా నిలిచి ఆయన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీ జెండా ఎగరడం మదన్న గెలుపు ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప,యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్,అల్లువోజు రవీందర్,సంకె కుమార్,నిమ్మతి రమేష్,నాంసాని సమ్మయ్య,తిత్తుల శ్రీనివాస్,దుబాసి శ్రీనివాస్,ఓడేడు ఎంపిటిసి కిషన్‌రెడ్డి,ముత్తారం ఎంపిటిసి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శం



## మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః తెలంగాణ పోరాట వీర నారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శమని మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో పాత బస్టాండ్ సర్కిల్‌లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ వీరోచిత పాత్రను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వివక్ష కొనసాగుతోన్న ఆ రోజుల్లో ఆమె చేసిన పోరాటం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఆమె చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు లింగన్న, న్యాయవాది గడికొప్పుల కిరణ్‌కుమార్, మాజీ ఎంపిపి కట్ల చంద్రయ్య, కో-ఆప్షన్ సభ్యులు ప్రవీణ్, నాయకులు ముత్తె తిరుపతి, ఎంబడి అశోక్‌కుమార్, మందపల్లి తిరుపతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన వెయ్యి మంది యువకులు

మంచిర్యాల, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన దాదాపు వెయ్యి మందికిపైగా యువకులు బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో ఆదివారం బిజెపిలో చేరారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రఘునాథ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ సురక్షిత పాలన అందించేది కేవలం భారతీయ జనతాపార్టీ మాత్రమేనన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంతో పాటు, రాష్ట్రంలోనూ బిజెపి ప్రభుత్వాలు ఏర్పడడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు లోపాయికారి ఒప్పందంతో కొనసాగుతున్నాయని, కాంగ్రెస్‌నుంచి ఎవరు గెలిచినా చివరకు బిఆర్ఎస్‌లోకి వెళ్లడం ఖాయమని రఘునాథ్ వ్యాఖ్యానించారు. బిఆరెస్‌కు ఓటేస్తే మంచిర్యాలలో భూకబ్జాలు, రౌడీ రాజ్యం తప్ప ప్రజలకు ఏ మాత్రం న్యాయం జరుగదన్నారు. బిజెపిలోని ప్రతి కార్యకర్త విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాశెట్టి నాగేశ్వర్‌రావు, పట్టి వెంకటకృష్ణ, పొనుగోటి రంగారావు, రజనీష్‌జైన్, మునిమంద రమేష్, వంగపల్లి వేంకటేశ్వర్‌రావు, బొలిశెట్టి తిరుపతి, బియ్యాల సతీష్‌రావు, ముదాం మల్లేష్, బోయిన హరికృష్ణ, గాజుల ప్రభాకర్, పచ్చ వేంకటేశ్వర్లు, రాకేష్ రెన్వా, వేముల మధు, మడిపెల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవిపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా గ్రామంలో బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి దేవతల విగ్రహాల ప్రతిష్టా మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలోని ప్రజలంతా డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, బోనాలతో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల వెంబడి బోనాలతో వెళ్లిన మహిళలు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మజ శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడి పంటలతో విలసిల్లాలని బొడ్రాయి భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహాలను ప్రతిష్టించి, పోచమ్మ బోనాల వేడుకలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరవేద సురేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

## కార్గిల్ లేక్‌లోదూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం
## కాపాడిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్

రాజన్న సిరసిల్ల, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః కుటుంబ కలహాల కారణంగా కార్గిల్ లేక్‌లో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తిని బ్లూకోల్ట్ పోలీసులు కాపాడారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన నాగరాజు కుటుంబ కలహాల కారణంగా మనస్థాపంతో కార్గిల్ లేక్‌లో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే విధులు నిర్వహిస్తోన్న బ్లూకోల్ట్ కానిస్టేబుల్ జవ్వాజి లక్ష్మణ్ దీన్ని గమనించి నాగరాజును ఒడ్డుకు తీసుకుని వచ్చి రక్షించారు.

## వాలీబాల్ అసోసియేషన్
## జిల్లా అధ్యక్షులుగా శంకర్

మంచిర్యాల, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః పట్టణంలోని సురభి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మంచిర్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా కౌన్సిలర్ నల్ల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మైలారం శ్రీనివాస్, కోశాధికారిగా గాజుల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు మల్లేష్‌గౌడ్, జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం





జమ్మికుంట, సెప్టెంబర్ 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షులుగా కసబోజుల వెంకన్నలను నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు, వెంకన్నలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి బల్మూరి వెంకట్‌తో పాటు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.